LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING

(An Autonomous Institution since 2010)

Approved by AICTE, New Delhi and Permanently Affiliated to JNTUK, Kakinada

L.B. Reddy Nagar, Mylavaram, NTR District, Andhra Pradesh - 521230

***DEPARTMENT OF NATIONAL SERVICE SCHEME***

**Name of the program:** Distribution of Exam kits.

**Date:** 13-03-2025 & 15-03-2025.

**Venue:** Mylavaram Girls high School & Lakireddy Papulamma Memorial ZP High School.

**Number of Students :Involved-** 200.

**Activity Report:**

LBRCE NSS unit conducted the program on 13-03-2025&15-03-2025 at Mylavaram Girls high School & Lakireddy Papulamma Memorial ZP High School. Dr.K.Apparao, Principal & Dr. B.Ramesh Reddy, Vice-Principal said that every student should make a future plan and continue his education. Dr.K.Appa Rao, Principal & B.Ramesh Reddy, Vice-Principal distributed the examination kits to 200 students of 10th class under the guidance of and former students in Mylavaram Girls High School & Lakireddy Papulamma Memorial ZP High School. Dr.K.Apparao said that you should read everything thoroughly and write down what you have read on the paper while writing the exam so that you can get good marks. In this program, Dr. B.Ramesh Reddy, Vice-Principal said that the students should change their thinking according to the changing education system, keep in mind the future and make specific plans and also there are many students who have studied in government schools, you should do well like them and get a 10 out of 10 GPA and bring a good name to the school and parents. In this program, Dr. B Siva Hari Prasad, NSS Programme Officer Dr.T. Anil Raj, Alumni Coordinator and Indian Red Cross Society, Mylavaram Sub Branch, Secretary and Treasurer Mr. Guduru Nagireddy, Mr.S.Uma Maheswara Reddy, Asst. NSS P.O. and Mrs. P. Lakshmi, School Principal, teachers and 200 students participated.

**Snapshots of the Program:**



**Dr K.Appa Rao , Principal Distributed the Examination kits to Girls high School children.**




**Dr. B.Ramesh Reddy, Vice-Principal Distributed the Examination kits to Lakireddy Papulamma Memorial ZP High School.**




**Dr. B Siva Hari Prasad, NSS Programme Officer Distributed the Examination kits to Girls high School children.**




**Mr.S.Uma Maheswara Reddy, Asst. NSS P.O. Distributed the Examination kits to Girls high School children.**



**Dr.T. Anil Raj, Alumni Coordinator Distributed the Examination kits to Girls high School children.**




**Mrs. P. Lakshmi, Lakireddy Papulamma School Principal Distributed the Examination kits to Lakireddy Papulamma Memorial ZP High School**

**Press clippings:**



# ప్రణాళికా బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

**నమస్తే-శ్రీ తేజ న్యూస్, మైలవరం:** ప్రణాళిక బద్ధంగా చదివితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అప్పారావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్,పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం 150 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని కళాశాల ప్రిన్సిపాల్ డా .కె.అప్పారావు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష సమయంలో పేపర్ పైన చదివిన దాన్ని మంచిగా వ్రాయాలని తద్వారా మంచి మార్కులు సాధించవచ్చు అన్నారు. మనస్సును ప్రశాంతంగా ఉంచుకొంటే చదివిన వాటిని బాగా గుర్తుంచుకోవచ్చు అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు త్రిబుల్ ఐటీ వంటి చక్కని విద్యా సంస్థలు ఉన్నాయని వాటిల్లో సీటు సంపాదిస్తే భవిష్యత్ బంగారు మయమవుతుందన్నారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మారుతున్న విద్యా విధానాన్ని దృష్టిలో ఉంచుకుని తమ ఆలోచలను మార్చు కోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విధ్యాకుసుమాలు ఎందరో ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని పదవ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షా విధానంపై మెలుకవలు,మంచి మార్కులు పొందే విధానం, పదవ తరగతి తర్వాత ఏయో కోర్సులు అభ్యసిస్తే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయో వివరించారు. ఈ కార్యక్రమంలో అల్యూమిని కో-ఆర్డినేటర్ టి.అనిల్ రాజ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ కార్యదర్శి,కోశాధికారి గూడూరు నాగిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వార్తాప్రభ

# ప్రతి విద్యార్థి భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని చదవాలి-డా.కె.అప్పారావు

- టెన్త్ విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి అందజేత

**మైలవరం,మార్చి 13 (వార్తాప్రభ) :** ప్రతి విద్యార్థి భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు.మైలవరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో యల్.బి.ఆర్.సి.ఈ యన్.యస్.యస్.యూనిట్ మరియు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో 150 మంది టెన్త్ విద్యార్థులకు పరీక్షా కిట్ లను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు గురువారం అందచేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చదవాలని పరీక్ష రాసే సమయంలో పేపర్ పైన చదివిన దాన్ని మంచిగా వ్రాయాలని తద్వారా మంచి మార్కులు సంపాదించ వచ్చని తెలిపారు.మనస్సును ప్రశాంతంగా ఉంచుకొంటే చదివిన వాటిని బాగా గుర్తుంచుకుంటారని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు IIIT వంటి చక్కని విద్యా సంస్థలు ఉన్నాయని వాటిల్లో సీటు సంపాదిస్తే వారి భవిష్యత్ బంగారు మయమవుతుందన్నారు.మైలవరం ఇతర ప్రాంతాల వారి కోసం లకి రెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటుచేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు మారుతున్న విద్యా విధానాన్ని బట్టి తమ ఆలోచలను మార్చు కోవాలని భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని నిర్దిష్ట ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన



విధ్యాకుసుమాలు ఎందరో ఉన్నారని వారి లాగే మీరు కూడా చదువుల్లో రాణించాలని, 10 కి 10 జిపిఎ (GPA) తెచ్చుకుని స్కూల్ కు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షా విధానంపై మెళకువలు, మంచి మార్కులు పొందే విధానం మరియు పదవ తరగతి తర్వాత ఏయో కోర్సులు అభ్యసిస్తే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయో వివరించారు.ఈ కార్యక్రమంలో అల్యూమిని కో ఆర్డినేటర్ టి.అనిల్ రాజ్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ అండ్ ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డి, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వి.లక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

BHARAT NEWS
భారత్ న్యూస్



# ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

- ప్రతి విద్యార్థి భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని విద్యాభ్యాసం కొనసాగించాలి
- యల్.బి.ఆర్.సి.ఈ ప్రిన్సిపాల్ డా .కె.అప్పారావు

మైలవరం, మార్చి 13(భారత్ న్యూస్ )

స్థానిక గర్ల్స్ హైస్కూల్ లో యల్.బి.ఆర్.సి.ఈ యన్.యస్.యస్.యూనిట్ మరియు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం పదవ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు పరీక్షా కిట్ లను కళాశాల ప్రిన్సిపాల్ డా .కె.అప్పారావు అందచేశారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా .కె.అప్పారావు మాట్లాడుతూ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చదవాలని పరీక్ష రాసే సమయంలో పేపర్ పైన చదివిన దాన్ని మంచిగా వ్రాయాలని తద్వారా మంచి మార్కులు సంపాదించ వచ్చని. మనస్సును ప్రశాంతంగా ఉంచుకొంటే చదివిన వాటిని బాగా గుర్తుంచు కుంటారని మరియు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఐఐటీ వంటి చక్కని విద్యా సంస్థలు ఉన్నాయని వాటిల్లో సీటు సంపాదిస్తే వారి భవిష్యత్ బంగారు మయమవుతుందని అలాగే మైలవరం లో నివసించేవారికోసం మరి ఇతరప్రాంతాల కోసం అందుబాటు లో బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ను ఏర్పాటుచేశారని కావున మంచిగా చదువుకుని తమ కళాశాల లో చేరి వారి భవిష్యత్తు ను



బంగారుమయం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మారుతున్న విద్యా విధానాన్ని బట్టి తమ ఆలోచలను మార్చు కోవాలని భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని నిర్దిష్ట ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలని అలాగే అలాగే గవర్నమేంట్ స్కూల్లో చదివిన విధ్యాకుసుమాలు ఎందరో ఉన్నారని వారి లాగే మీరు కూడా బాగా రాణించాలని ఉత్తమ ఫలితాలను సాధించి స్కూల్ కు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షా విధానంపై మెళకువలు, మంచి మార్కులు పొందే విధానం మరియు పదవ తరగతి తర్వాత ఏయో కోర్సులు అభ్యసిస్తే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయో వివరించారు.ఈ కార్యక్రమంలో అల్యూమిని కో ఆర్డినేటర్ . టి.అనిల్ రాజ్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , మైలవరం సబ్ బ్రాంచ్ , సెక్రటరీ అండ్ ట్రెజరర్ .గూడూరు .నాగిరెడ్డి, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు.పి .లక్ష్మి, అధ్యాపకులు, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

## పరీక్ష కిట్లు పంపిణీ

**మైలవరం:** వెల్వడం గ్రామంలోని లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శనివారం అభినందన సమావేశం నిర్వహించారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, పూర్వ విద్యార్థుల సహకారంతో పదో తరగతి విద్యార్థులు 50 మంది పరీక్ష కిట్‌లను అందజేశారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి, రమేష్‌రెడ్డి, ఆలుమ్ని అసోసియేషన్ కో-ఆర్డినేటర్ టి. అనిల్ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి. శివహరిప్రసాద్ పాల్గొన్నారు.

16/03/2025 | NTR(Tiruvuru) | Page : 11
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి



కిట్లు అందజేస్తున్న దృశ్యం

## పరీక్ష కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి - మైలవరం :** లక్కిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్వడంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, పూర్వ విద్యార్థుల సహకారంతో పరీక్ష కిట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌బిఆర్‌సిఇ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు కష్టపడి చదువుకొని ఇప్పుడు పరీక్షలు రాయటానికి సిద్ధమవుతున్న విద్యార్థులు అనవసరపు ఒత్తిడికి లోను కాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకొని చదివి పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమామహేశ్వర్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ పి నాగరాజు, గెట్ నరసింహారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 2025-03-16, Edition:NTR, Pg.No: 6
Source: https://epaper.prajasakti.com

**Dr. B Siva Hari Prasad**
**NSS Programme Officer**

**Dr. K. Appa Rao**
**Principal**